అయ్యగారి రహస్యం సీతారాములు తెలుసుకోగలిగాడు. మరి తన రహస్యం?

గడియారం ఎనిమిదిసార్లు ఆవలించింది అయ్యగారు లేచి ఒక్కసారి ఆవలించారు చిటికెలు వేసేరు ఉలిక్కిపడ్డాడు కునుకుతున్న సీతారాములు గది అలాగే ఉంది అది నిన్న రాత్రి పన్నెండు గంటలకి, తెల్లవారుజామున నాలుగున్నర గంటలకి—అప్పుడు సూర్యుడు అవతల తెగ కాసేడు పైకి పాకినప్పుడున్నూ రూము అంతే అలాగే ఉంది అయ్యగారి గది ఏర్‌కండిషన్డు మరి గడియారముల్ని రెండు వేరుల సూచించే వాతావరణ ప్రభావం గదిమీద పడదు


సీతారాములు బయటికి దూసుకున్నాడు అప్పటికప్పుడే బట్లరు బెడ్‌కాఫీ తెస్తున్నాడు "దండా"లండీ అన్నాడు సీతారాముల్ని చూసి అందులో ఎక్కసెక్కెమూ ఉంది భయమూ ఉంది ఆ రెండూ గుర్తించని సీతారాములు 'అయ్యగారు లేచారు ఆవలించారు' అన్నాడు చిటికెలో గదిలోకి దూసుకున్నాడు

"ఎదవనాయాల అయ్యగారి బాబుకి కూడా లేదు యీడి దరిజా సుఖపడ్డా నాయనా!" లోపలలోపల పళ్ళు కొరుక్కున్నాడు లోపలికి వచ్చిన బట్లర్ గురువులు

అయ్యగారు కాఫీ చప్పరిస్తూనే సీతారాముల్ని చూసి "ఏమిట్రా! వెధవ దింత కసగా ఉంది కాఫీయా ? కషాయమా ?" అని గద్దించారు బట్లరు వణికిపోయాడు సీతారాములు మాత్రం "ఏర్‌కండిషండ్ గదిలాగే మార్పు లేకుండా "కాస్త సుగర్" అంటూ యింత గ్లూకోజు పందులో కలిపేడు అవిధంగా బట్లర్ అప్పుడు రక్షింపబడ్డాడు

కాఫీ కసగా వుంటేనా కాదు వెంకట బూట్లు సరిగ్గా పాలిష్ చేయకపోయినా, చాకలి యిస్త్రీ మడతలు సరిగ్గా పెట్టకపోయినా, ఆఖరికి అమ్మగారు తనకి వడ్డన చేస్తానని స్వయంగా వచ్చినా, అయ్యగారు సీతారాముల్ని సంజాయిషీ అడుగుతారు వాడిదంత బాధ్యత

అయ్యగారటు కుడిప్రక్క బాత్‌రూమ్‌లో స్నానంచేసి మరి పది పదిహేను నిమిషాల్లో తయారైపోతారు ఈలోగా సీతారాములు తన డఫేదారు దుస్తులు ధరించి, సెక్రటరీ ఆవేళ ఫైల్సు తెచ్చిందీ లేనిదీ, డ్రైవరు క్రిందని కారు ఉంచిందీ లేనిదీ చూస్తాడు అయ్యగారు సంతకాలు పెడుతూంటే సీతారాములు వినయంగా అంజనేయుల్లాగ నించుంటాడు అప్పుడు వాడికి డ్రైవరు క్రిందని అయ్యగారి రాక గమనించకుండా బీడీ కాల్చుకుంటాడేమోననే భయం వేస్తుంది. తానుకూడా ఒక్క బీడీదమ్ము లాగితే బాగుంటుందనే కోరిక కూడా చెలరేగుతుంది వాడికి బీడీదమ్ము అంటే సుఖం కాని నిన్నరాత్రి అయ్య





గారి మంచం క్రింద తలదూర్చి దొంగదమ్ము లాగింది ఖరీదైన సిగరెట్టు. అటుతర్వాత వర గడుపే

అయ్యగారు వెనకా సీతారాములు ముందూ లిఫ్టులో వస్తారు అందుకే అందరూ వాణ్ణి పైలట్ రాములు, డేంజర్ లయిట్ రాములు అంటారు కసిగా ఉడుక్కుంటారు నౌకర్లు ఆఫీసులో

"పిడిపాటి గాకపోయామా" అనుకుంటారు ఒకరితో ఒకరు అయినవాళ్ళు రాజభోగం యింద్ర భోగం అయ్యగారంత సుఖం వాడిదని ప్రతీతిఉంది

ఆఫీసులోనూ, ఇంట్లోనూ అయ్యగారి గది ఏర్ కండిషన్డు అయ్యగారి భృత్యుడు సీతారాములు

సీతారాములు ఎక్కడ పుట్టాడో తెలియదు గాని యీ కొలువు వాడికి పాతిక సంవత్సరాలయ్యింది లభించి అంతే వాడి వయస్సు కూడా పాతిక వసంతాలే మరి సర్వీసు పాతిక సంవత్సరాలని ఎందు కన్నానంటే వాడు పెరిగింది అయ్యగారి గ్రాంటుతో నడిచే శిశుశరణాలయంలోనే పదేళ్ల సీతారాములు అయ్యగారింట అడుగు పెట్టే [illegible] వాడంతే ఉన్న కొడుకు అటు తర్వాత ముగ్గురు పిల్లలూ ఉన్నారు. ఆ బంగళా వయస్సు అర్వైల్లు అది యిప్పుడు నాలు గంతస్తుల భవనం అయిపోయింది

సీతారాములు అయ్యగారి బూట్లు పాలిష్‌చేసిన రోజు లున్నాయి. అవి సోంబాబుతో గోలీలు రహస్యంగా ఆడిన—ముఖవర్ష రోజులు వాడు అయ్యగారి బట్టలు అందించడం, చేతికర్ర అందించడం చేసిన రోజుల్లో రెండో అబ్బాయి సోంబాబును గోలీలాడొద్దని—అప్పుం అయ్యగారి ధోరణిలో మందలించిన రోజులూ ఉన్నాయి

హమేషా అయ్యగారి కొలువు వాడికి సంప్రాప్తించి అంతా నాలుగేళ్ళ

రెంచనుగా అయ్యగారి కారు ఆఫీసునుంచి నాలుగున్నరకి యింటికి వస్తుంది అప్పు డాయన తాను డైరెక్టరుగా ఉన్న నాలుగైదు కంపెనీల వ్యవహారాలు చూస్తారు సీతారాముల్ని సలహా లివ్వ లేదు, ఇవ్వడు కూడాను కాని చేతులు కట్టుకుని వింటానవల్సిందేను అయ్యగారు క్లబ్బుకెడితే కారుతో వాడూ ఉండాల్సిందేను

పెద్దబ్బాయి సోంబాబు పిల్లిలా వస్తాడు పెద్ద లాయరవుతాడని సోంబాబుని అయ్యగారు మొదట

(56-వ పేజీ చూడండి)

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది



*రాబిన్ అల్ట్రామెరైన్ నీలిమందుకు బహుళ ప్రచారంలో గల పేరు.
అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లాండులో స్థాపితము)
ARBC-2 TS

# సుఖం

(9-వ పేజీ తరువాయి)

చిన్నకొడుకు కి ఎంచిచ్చి గౌరవించారు కాని సోంబాబు అసలు లాయరవుతాడూ అని సీతారాములు నమ్మ లేదు అంటే అది అయ్యగారి ఆలోచన అన్నమాట. సోంబాబు కేవలం తండ్రినిచూసి, పాదాభివందనం చేసి, ఆశీర్వాదం పొంది బళ్ళోకి పోదామని కాదు వస్తే! ఏమైనా కటాక్షం కలిగి ఓ వంద రెండూ శాంక్షను చేస్తారేమోనని అతగాడు తండ్రి నాశ్ర యిస్తాడు

సోంబాబుని అయ్యగారు ఎప్పుడు తలఎత్తి పెద్దపులిలా చూస్తారో అమ్మాయి కళమ్మని పళ్ళకొరికి తిడతారో (కళకి ఏ సమ్మంధమూ నచ్చదు గనుక) సీతారాములికి తెలుస్తుంది సోంబాబు సీతారాములి మొహంలో నాన్నగారి మనస్సు చద వాలని చూస్తాడు

"రేపు అకౌంటెంట్‌కి సీతారాములు చెపు తాడు తీసుకొనిపో అన్నట్లు, ఏం చదువుతున్నావ్ నువ్వు !"—అయ్యగారి మాటలలో బాధ, నిర్లక్ష్యం ముసుగు ధరిస్తుంది బాబుకి కావల్సింది డబ్బు సుఖం ధనంతో కొనగలగడం సోంబాబు నేర్చు కున్నాడు "లా చదువుతున్నానండి" అనేస్తాడు గభిక్కున

"ఒరే రాములూ !" అయ్యగారు కొడుకు వెళ్ళి పోతున్న దిక్కునే చూస్తూ పిలుస్తారు "ఇంతకీ రాంబాబు యీ సంవత్సరం పరీక్ష రాశాడా ?" ఆయన ప్రశ్నలో ప్రాధేయత ఉన్నది సీతా రాములికి కూడా అది స్ఫురిస్తుంది

ఏమనగల్డు వాడు ? చిన్నకొడుకు పరీక్ష రాస్తే కదా ? అయ్యగారు ప్యాసు చేయించడమేనా చేయ గలిగేది కాలేజీ చదువులంటే మజాగా ఉంటా యన్నది రాంబాబుకి తెల్సును తెల్సిపోయింది అందు కనే పరీక్షల్ని దూరంగా ఉంచుతా డతగాడు ఉన్నమాట అంటే అయ్యగారి కంటిక్రింద చారలు నుదురు ముడుతలు రెండూ చిక్కుపడిపోతాయి. అందుకనే,

"ఈ సంవత్సరం పోతాడు బాబూ !" అంటాడు వాడు "డామిట్ ! వెధవ, ఫేలవుతా డన్నమాట ! అంతేగా ప్యాసు అవడు నాకు తెల్సు . ఛా ! వాడికిబదులు నీకు ఆ డాక్టరీ చెప్పించినా ఈపాటికి సర్తైనాదువు" అయ్యగా రన్న మాటలోని సత్యం ఎంతో తెలియదుగాని ఆయన బాధ, ఆవేదన మాత్రం నిజం తనకి అయ్యగారు డాక్టరీ చెప్పించ లేదని విచారించడం వాడికి కొత్తగాదు అందులో ఆశ్చర్యం పోయింది సీతారాము లందుకనే చిరు నవ్వు నవ్వుతాడు

అయ్యగారి ఆ తపన వాడికొక క్షణం సుఖ ప్రసాదిని సీతారాముల్ని అయ్యగారు ఒక్క లాయరూ డాక్టరూ చేయలేనందుకే విచారించారు. "అయ్యో ! వెధవా! ఏం చదివినా నిన్ను ఓ డైరెక్ట ర్నైనా చేసుకొందునే పోనీ " అంతే పోనీ తర్వాత వాక్యం ఎప్పుడూ పూర్తవలేదు అది ఎలా పూర్తిచేయాలో అయ్యగారికీ తెలీదు, సీతా రాములికీ తెలీదు

అయ్యగారికి పిచ్చి ఉందేమోనన్న అనుమానం సీతారాములి గుండెల్లో బరువుగా కూర్చున్న క్షణా లున్నాయి ఐనా వాడు దాన్ని అదుముకో గలడు

అయ్యగారికి రెండు మిల్లు లున్నాయి నాలుగు బంగళా లున్నాయి ఎన్నో 'షేర్లు' న్నాయి సీతారాములి కేమిటున్నాయో వాడు ఆలోచించుకో లేదు అయ్యగారంటే వాడికి విశ్వాసముందని అయ్యగారి ఉద్దేశ్యం ఆయనంటే ఆయనకిలేనట్లే అమ్మగారికీ నమ్మకంలేదు అది సీతారాములి ఉద్దేశం

అయ్యగారు కోయంబత్తూర్ మీటింగుకి వెడితే మధుర్లై ఇన్‌స్పెక్షను కెడితే విమానాశ్రయం దాకా సీతారాములు వెళ్తాడు అక్కడ అయ్యగారు ఆఖరికాసారి వాణ్ణిచూసి చెయ్యి ఊపిన వైనం వా డెరుగడు వాడి కది ఆటవిడువు

రివ్వున తిరిగివచ్చి, వాడు అయ్యగారి తోటలో — అసలు అది వాడితోటే ననుకుంటాడని అందరి ఉద్దేశం అందరికోపం మరి వాడికి వేరే తోట లేదు అందుకనే వా డా తోటలో హుర్రే మని పరుగెడతాడు క్రిందపడి దొర్లేస్తాడు . వా డెన్నోసార్లు అయ్యగారి బల్లప్రక్కని నేల మీద కూచుని — సీమనించి వచ్చిన బీరు తాగే శాడు అప్పుడు తివాసీ "పట్టు"లాగా, ఒళ్లు మత్తుగా అయ్యింది కాని తోటలో వా డిప్పుడు మంచినీళ్లు తాగేసినా అంతకంటే మత్తుగా హాయిగా జోలగా ఉంటుంది

అమ్మగారికి వాడు నౌకరు కాదు అసలు అమ్మగారికి అయ్యగారికి నాలుగేళ్లయ్యింది మాటలు లేవు ఉన్నా అవి మాటలు కావు అప్పట్నుంచే వాడు అయ్యగారి హమేషి నౌకరౌత

చిన్న అయ్యలికి వాడు డఫేదారు కానేకాదు

సరిగ్గా తోటలో వాడు ఉషారుగా గడ్డిలో పడి దొర్లుతూ వున్నవేళ మాలచ్చిని తలపోస్తూ ఉన్న తియ్యనిసమయంలో పెద్దమ్మాయి 'కళ' వస్తుంది లేదా కాంతి అంటే చిన్నమ్మాయి గారు రావచ్చును

ఒక్కోసారి అమ్మగారు మూడంతస్తులు దిగి వడిచి వాణ్ణి "తోటలో ఏంచేస్తున్నావురా .. వెర్రి పీనుగా" అన్న సందర్భాలుకూడా ఉన్నాయి

అన అందుకే ఆటవిడువు నాలుగు రోజాలూ వాడు పారిపోదా మనుకుంటాడు కాని ఎక్కడికి? ఇంకో ప్రపంచమెక్కడ ? వాడికి

మాలచ్చి చక్కని చుక్క

వంటయింటి కూరలు తరగడం, బియ్యం బాగుచేయడం మా ల చ్చి పనులు మాలచ్చిని చిత్రంగా ఓసారి సీతారాములు రక్షించాడు

బియ్యంలో ఒక్క రాయి ఉన్నా, అది అన్నం లోకి వచ్చినా దానికి ఫైను తప్పదు ఐతే సీతారాములు "కాంతమ్మ" గారు చేసిన ఫిర్యాదుమీద అయ్యగారిదగ్గర "ఒక్క అయ్యగారి భోజనంలో వస్తేనే కాని ఇంకెవరి భోజనంలో రాళ్ళు కాదు కొండలు వచ్చినా ఫర్వాలేదయ్యా" అనేశాడు

మాలచ్చిమి రక్షించబడిన రోజున తనను ఎంత హాయిగా, నోరగా చూసిందని ? ఒళ్ళు పులకరించింది వాడికి నోట వేసుకున్న పూతరేకు ముక్కలా కొన్ని గుండె కరిగినట్లయిపోయింది

అయ్యగారంటే ఎంత గురో మాలచ్చిమి అంటే కూడా తనకు అంత 'ఇది' అనుకున్నాడు ఓసారి వాడు

ఐతే యిటీవల వాడికి మాలచ్చిమితో నేస్తం పెరిగింది అసలు అదే వాడితో దోస్తీ పెంచు కున్నది రక్షించబడిన రోజునే "మామా" అనే సిందది వాణ్ణి

కళమ్మ పెద్ద యింగిలీషు క్లాసు చదువు తూంది ఆపిల్ల రాక వెల్లకితలా పడుక్కుని మెడ వెనక్కి వాల్చి తల్లకిందులా ఆకాశపుటంచుల చూస్తున్న కళ్ల పడింది

"ఒరే రాములూ ! నాన్నగారు కోయంబత్తూర్నుంచి ఎప్పుడొస్తారేం ?" అన్నది కళ

ఉలిక్కిపడ్డ రాములు లేచి కూచుని "అమ్మాయమ్మా నేనోమాట అడగనా ?"—అన్నాడు

కళ చాలా చక్కగా నవ్వుతుంది సీతారాములు

ఒకసభలో అధ్యక్షులవారు తీవ్రంగా ఉపన్యసిస్తున్నారు. మానవుని కర్తవ్యాలని గురించి వివరిస్తూ,

"అసలు మనమెందుకుపుట్టామని" అధ్యక్షులవారు ప్రజానీకం వైపు ప్రశ్నార్థకంగా చూశారు.

"ఉపన్యాసాలివ్వటానికిసార్" అని గుంపులోనుంచి ఒక గొంతు వినిపించింది.

బి వేణుశ్యాం (రామదాసుపేట)

అడిగేడు "ఆ బొంబాయి నమ్మందం చేసుకోరాదూ అంతపెద్ద షేరు బిజినెస్సు గదా వారిది . లక్ష రూపాయిల కట్నం యిస్తారు గదా ? అయ్యగారు ?"

కళ వాడి మాటలకి కోపం తెచ్చుకుని నౌకరు వెధవ అధిక ప్రసంగం అనదు మరీ అందంగా నవ్వుతుంది

"షేర్లు సుఖం యిస్తాయిరా సీతారాములూ? నువ్వు యిక్కడ యీ గడ్డిలో దొర్లకపోతే నాన్న గారి ఏర్‌కండిషన్డు రూములో హాయిగా నిద్దరోరాదూ ?"—అసలు ఆ ప్రశ్నతోనే వాడికి విచారం పులుముకుంటుంది

"అమ్మ బాబోయ్ ! ఆ మేజాక్రింద నక్కి నక్కి ఛస్తాను తెలుసా ? చలిగా చల్లగా ఎముకలు మెత్తబారి పోతాయి ఐనా గాపోపోయినా కళమ్మా షేర్లు సుఖం ఇవ్వవు మరేంటి యిస్తాయో ?"

"నీకు తెలియదుగాని ఆ చిన్నకారు నాకు కావాలి షెడ్డు తాళాలియ్యి పోతాను .... "

కళ ప్రేమప్రవాహంలో కొట్టుకుపోతున్నదని కవిత్వం మినహాగా అనుకున్నాడు సీతారాములు కాని అందుకే అయ్యగారి మాటలపోకంతో వచ్చిన వాక్యం అనేశాడు

"గొప్పింటి బిడ్డవని మరిచిపోకమ్మా ! ఎట్నుంచి ఏమొచ్చినా మా గుండెలమీద కుంపటవుతాది."

"ఛా ! నోరుముయ్యి ఏ గుండెల కేమొచ్చింది. ఒరే ! నువ్వు అయ్యగార్ని ప్రేమించే మిషనువిలా రాముడూ ఆయనకి పరువుపోదా తాలురా. .. నాకు కారు తాళాలియ్యి . మళ్లీ అమ్మ చూసిందో తిడుతుంది "

"ఒంటరిగా వెళ్లి యిట్టే వస్తానని 'ప్రామిస్' చెయ్యి" సీతారాములికి భయం నిజంగానే ఉంది కళమ్మ ఏ మగపిల్లాడితోనో వెళ్తుందని .

కళకి తెల్సు వాడికి తనమీద, చెల్లెలిమీద ఉన్నంత వాత్సల్యం ఉన్నదని వాడు కళని చిన్నప్పుడు ఎత్తుకుని ఎత్తుకోలేక ఎత్తేసినప్పుడు .. అమ్మ కేకలేస్తే నాన్న " వాడు వాళ్ల అప్పయ్యే అవుతే ఏంచేస్తావే" నని అమ్మని కేకలేయడం, అమ్మ యిప్పటికి అవసరం వచ్చినప్పుడు అది తల్చుకుని మండిపడటం ఆపిల్లకి తెల్సును

"ప్రామిస్ సరేనా ? ఓరబ్బీ ? ప్రేమంటే తెలీదురా నీకు తాళాలు పారేయ్ !" మని ఆపిల్ల తాళాలు లాక్కుని పారిపోయింది


"మాలచ్చిమీ ! యీ అమ్మాయి పరువు తీస్తుందే ఎట్లా చావడం అయ్యో దేముడా ! ఇక ఆ కాంతమ్మ లీలలు, వేషాలు . అయ్యగారికి సుఖంలేదే " వాడు మాలచ్చిమిని తల్చుకుని బాధ వెళ్లబోసుకుంటాడు


అదేవేళకి ఒక్కోసారి మా లచ్చిమి వస్తుంది. వెలిగించిన దీపంలాగుంటుందది అలాంటప్పుడు. వాడికి అంతలో కళ "ప్రేమిస్తే తెలుస్తుందిరా" అన్న మాటలు స్ఫురించేయి "ఛా ! నేను మాలచ్చిమిని ప్రేమిస్తున్నా నన్నమాట" అనుకుని వాడంతలో సిగ్గుపడిపోయి రెండు గడ్డిపరకలు అమాంతం పీకి కొరికేశాడు

"ఛీ! ఏంటి మావోఁ అచ్చాధికారి తర్వాత అంతోడివి యీ గడ్డి కరుకుటేంటి ?" మాలచ్చిమి రానేవచ్చింది హాయ్‌హాయ్ ! దాని కుత్తుకలో కత్తులే ఉన్నాయి దాని స్వరం చెవుల్లోనించి గుండెల్లోకి కరెంటు పరుల్తుంది

"ఏంటో, మాలక్ష్మి ! సుఖంలేదే " నన్నాడు —అచ్చం అయ్యగారు బోలెడు ఫ్యాక్టరీల డైరెక్టరు, మిల్లు యజమాని, అందమైన అంతస్తుల మేడల సొంతదారు, నలుగురు పిల్లల తండ్రి— అపురూపమైన అందమైన గదిలో కూచుని— అన్న మాటలు, అనుకొనే మాటలు అవే అవే సీతారాములు అన్నాడు !

"ఛీ! ఏంటి సుకం తక్కువ మావాఁ! నీకు ? .. ఆఖరికి నీ బాసకూడా గొప్పోళ్లదే అయ్యిందే ... నన్ను మా లచిమి అనొద్దు మాలచిమి అనాల" అలుక ప్రదర్శించి అంతలో యిసింటూ జరిగి, జారిన పైటనైనా గుర్తించకుండా యిలా అంది: "ఈ గొప్పోళ్ళ గోత్రాలు మా చెడ్డవి — అమ్మగారికి అయ్యగోరంటే ఉలుకు అయ్యగారికి అమ్మగారంటే బెయమూను. నా మాటిను .వాళ్ల




# సుఖం

గెనకేనుకో " మాలచ్చిమి హితబోధ వాడికి మరీ కొత్తది కాదు, మరీ పాతదీ కాదు అది గుండెలమీద చెయ్యివేసింది

అంత అందమైన చెయ్యి, నాగుబాములా తగిలింది

"అయ్యగారు ఎవరనుకున్నా వేంటి ?" వాడు మథనపడతాడు

"ఎవరో, ఎవరైతేనేం ? నీ కన్న'తండ్రి' రా, కనుక్కున్న బిడ్డా ?" అలక, యీసారి విజ మైనదే మాలచ్చిమిది

అయ్యగారు అయ్యగారే ననుకున్నాడు సీతా రాములు వాడికి కన్నతండ్రిని తెలియదు తల్లినీ ఎరుగడు వాడు

మాలచ్చిమి ప్రయత్నాలతో వాడికి అయ్యగారి కష్టాలు అప్పుడు కొంచెం చులకన అయినా, అవి సాధారణంగా గుండెల్లో బరువుగానే నాటుతాయి

"ఏంటో సుఖంలే" దన్నాడు—వెంటనే అమ్మ గారు నిన్ను పిలుసుక రమ్మందని మాలచ్చిమి నడక సాగించింది

"కాంతమ్మగారి కర్చులు మితిమీరిపోనాయి మామా " అని మాలచ్చిమి చెప్పినప్పటి బాధ యింకా వాడి గుండెల్లో పీకుతూండగానే సీతా రాములు మాలచ్చిమిని అనుసరించాడు

అమ్మగారు పిలిచిందంటే హడిలిపోతేడు సీతా రాములు వాడికి సుఖంగా, ఆరుబయలు, ఆకాశం, మేఘాలు, దుమ్మూ, ధూళీ బురదా అన్నీ దొరికి నాలుగు గడియలేనా అవలేదు బాధగా వుంది వాడికి వాడికి ప్రేమించడం గురించి కళ తెలియ జేసిన రహస్యం యింకా అప్పుడే అవగాహన అయ్యింది దాని తియ్యని అనుభూతికేనా తీరిక లేదు

అమ్మగారు చెయ్యెత్తు మనిషి

"ఏమిరా, సీతా ! మీ అయ్యగారు క్యాంపు కెడితే నీకింక తిండీ తిప్పలూ ఏమీ అక్కర్లేదా ? అలా కూచో వాయరూ ! నీడికి అన్నీ వడ్డించి అవతలికి పో నే చూస్తూవుండగా నీ డివాళ భోజనం చెయ్యాలి"—

"అమ్మగారు నా కాకలిగా లేదండి"—సీతా రాములికి ఆకలిగా ఉంది గాని తినాలని లేదు

"బాగుందిరా ! నీకు వేరే కొంపా గోడూ ఉన్నా యిరా నీ ఆకలి నాకు తెలియదా ? లేపోతే నీకు వేరే ఎవతేనా, మరదలుపిల్ల ఉన్నదా ? గంప ఎత్తు కొచ్చి ముంతముద్ద లెట్టడానికి "రా ! తిను . వు"—అమ్మగారు గద్దించింది

వాడు కిక్కురుమనకండా కూచున్నాడు అమ్మగా రన్న మాటలు వింటూవుంటే మాలచ్చిమి, దాని కొంగున కట్టుకొచ్చిన కూడు "రుచి" అనిపించేయి.

"ఈ సంస్కారం యీ ఖరీదైన భోజనం, యిందులో లేని సుఖం యెక్కడనో వుందని" పించింది వాడి గుండెల్లో ఎవరో చెప్పినట్టు

"అయితే రాముడూ మీ అయ్యగారు మొన్నటి కొత్త బంగాళా, ఎవరి పేరున పెడదామను కుంటున్నారు ?"

"నీడు నౌకరా ? కాడు " అని లోపల లోపల వాళ్ళే తిట్టుకుంటూనే అమ్మగారడిగింది

ఆమె వేసిన ప్రశ్నలో విపరీతం, విచిత్రం

గోచరించదు సీతారామునికి అయ్యగారిని తానే పోయి అమ్మగారు అడగ్గలగడం, పని సాధించుకోడం, యీ రెండూ నాలుగుసంవత్సరాల వెనుకటిమాట

వాడి సమాధానం యిది

"అమ్మా! కళమ్మగారికి అయ్యగారు తెచ్చిన లక్షరూపాయల సమ్మంధం మీరు నచ్చచెప్పరాదూ?"

పెద్దింటి విషయాలు నీ కెందుకురా అనగల ధైర్యం ఆమెకు లేదు

"అమ్మగా రొకనాడు పెట్టిన భోజనం అయ్యగారు విసిరేసి "నీమాట, నీ తిండీ రెండూ నాకు విషమే ఇక నీచేతి తిండి, నే తిన" న్నప్పుడు సీతారాము లొక్కడే అక్కడ సాక్షిలా నిలబడ్డవాడు అది నాలుగోకంటివాడికి తెలియక పోవడమే సీతారాముని సంస్కారం—

"అది కాదురా యీ బంగళా ఎనభైవేలు చేస్తుందటగా మళ్ళీ ఆ "రంజన" పేరిట రాస్తారా? అయినా గాకపోయినా యీ వయస్సులో యింత పరువుతక్కువపనులు చేయడం నా కర్మరా" అంతలోనే ఆమె కుతూహలం బాధ, బాధ, దిగులూ అయిపోయింది

"లేదమ్మా! అయ్య మీటింగ్ అడావుడిలో పడిపోయారు ఒకవేళ అది కళమ్మకి పెళ్లికానుకగా రాస్తారేమో?"—సీతారామునికి కొత్త బంగళా అయ్యగారు రంజన పేరున, కాదూ, కళ పేరున కాదు మరో అందాలతారకి రాస్తానని వంటమీద తెలివిలేనప్పుడు ఒప్పేస[illegible]రని తెలుసు అయినా.

"అమ్మా! అయ్యగారి చిన్నతమ్ముడు సీమనుంచి వస్తాడంటగా ...." వాడి భోజనం ముగియవచ్చింది

"ఛీ! వాడా? అప్రాచ్యపు వెధవ ఏ దొరసానినో కట్టుకుని వస్తాడటగా" ఆమె అసహ్యం అంతలో పోయి దిగులు మళ్ళీ ప్రత్యక్షం "అసలు యిల్లాలిని దుఃఖపెట్టే వంశంరా వాళ్లది" ఆమె నౌకరుముందు దొరికిపోతున్నానని మళ్ళీ దుఃఖమంతా దాచుకుంటుంది

"అయితే శేఖరంమీద ఆయనకోపం చల్లారలేదా?"

శేఖరం అమ్మగారి మేనల్లుడు కాంతికి తగిన వరుడని ఆమె నమ్మకం కూడాను కాంతికి కూడా బావ అంటే నమ్మకమే

అయ్యగారు అతగాడికి బాంకులోనుంచి ఉద్యోగం వేయిస్తే డబ్బు తీసుకొని స్కూటరు కొనుక్కున్నాడతగాడు ఏమంటే కాంతి సరదా పడిందన్నాడు "అయ్యగారు" ధర్మరాజు గనక జైలుప్రాప్తి తప్పిందన్నాడు ఆరోజున సీతారాములు "ఈ జన్మలో వాడిమొహం నాకు అగుపించనీయకు" అన్నాడు అయ్యగారు శేఖరాన్ని

"అమ్మా! కాంతమ్మకి అల్లుడి సమ్మంధం అయ్య ఒప్పుకోరమ్మా" అన్నాడు సీతారాములు

"ఔను! ఈ కోటీశ్వరుడి బందిఖానాలో నాకు అధికారం ఏముందీ? అంతా ఆయన ఇష్టమే చెక్కుబుక్కులోనుంచి కాగితాలు సంతకాలు పెట్టి ఎంత కావాలో వేసుకోమని ఆయన బజారుముం" ఆవిడ ఆగిపోయింది పిక్‌నిక్‌కని వెళ్లిన కాంతి రివ్వున వచ్చేసింది

"మరేం మరేం బావా నేనూ వెళుతూ వుంటేమా స్కూటర్ తోవలో తోవలో తుమ్మచెట్టును గుద్దేశిందే" రొప్పుతూ చెప్పింది

"అయ్యో! అయ్యో!" కూతుర్ని గుండెల కదుముకుని ఆందోళనపడిపోయింది అమ్మగారు "దెబ్బ తగల్లేదుకద! అయ్యో! యింతకీ బావేడీ!"

"బావ బావ," కాంతి గొంతుక బొక్కట్టింది సీతారామునికి భయం వేసింది అమ్మగారి గుండె జారిపోయింది

కాంతి ఏం ఉపద్రవకరమైన వార్త చెపుతుందోనని యిద్దరూ వినడానికి భయపడ్డారు కాంతి నిజంగా గాభరాపడ్డది

"మరేమో తను గెంతేసి నన్ను నన్ను" తల్లిగుండెల్లో సిగ్గుపడి తల దాచుకుంది ... ఆ వాక్యం నగంలోనే పూర్తైపోయింది

నిశ్చింతగా అమ్మగారు నిట్టూర్చింది

సీతారాములు ఫక్కున నవ్వేశాడు

---

తండ్రి:- ఏమిట్రా! నా గదిలో గోల

కొడుకు:-నేను, చెల్లి ఆడుకుంటున్నాం నాన్నగారు

తండ్రి:-ఏం ఆటరా! ఒకప్రక్క గోలచేస్తూ!

కొడుకు:- అదేనండి! 'దెబ్బలాట' 'నేను' చెల్లి దెబ్బలాడుకుంటున్నాం.

వి గోపాలకృష్ణ (చేబ్రోలు)

---

"ప్రయోజకుడేనండమ్మ .. అల్లుడు" అన్నాడు

"ఛీ! ఛో! నౌకరు వెధ్ " కాంతి తిట్టలేక పోయిందికాని ఆపిల్ల కళ్లల్లో కోపం తాండవించింది

"ఛీ! అయ్యగారి ముక్కు మొహం పోలి పుట్టేవావుగాని గుణం రాలేదు తల్లీ నీకు కళమ్మకున్న సాత్వికం లేదు నీకు నీకూ' ఏమనాలో తెలియక సీతారాములు "అత్త కొడుకు బావే సరి" అనేశాడు

అమ్మగారు నవ్వు దాచుకొని "నువ్వు పోరా అవతలికి" అనేసింది

వెళుతూవున్న సీతారాముని చెవిలో కాంతి మాటలు "ఈ వెధవని తగిలేస్తేగాని మనకి సుఖం లేదే" అన్నవి స్పష్టంగా పడ్డాయి

వాడేమీ అనలేదు అనుకోలేదు

## 2

మాలచ్చిమిని చూసి ఆశ్చర్యపోయాడు సీతారాములు ఉలిక్కిపడ్డాడు "ఇది మా కాంతమ్మ చీరెలాగుందే ... యింత ఖరీదైన చీరె నీ కెక్కడిది" అనేద్దామనుకున్నాడు అనేశాడుకూడాను

"ఛా! నాకేడదా? మీ కాంతమ్మది నాకెందు కేంటి? నేను కొనలేనా? గింతచీరె" ఒయ్యారంగా, విలాసంగా నవ్వేసింది మాలచ్చిమి

"ఛా! చెప్పమంటే? యిదెంత ఖరీదో తెలుసా?"

"తెల్దు మామా! నీయంత గొప్ప నాకేడదీ? ఉత్త పల్టూరిదాన్ననేగా నీ యిది" నొచ్చుకుంది మాలచ్చిమి అన్నది "స్టారులా గుంటానంట తెల్సా? గింత మహా పట్నవాసం నడిబొడ్డున నాబొడ్డు కోసినారు, తెల్సా? మా అయ్యది 'ఇదరాబాద' నగరం మా యమ్మది యిసాపట్నం"—

అందులో అది అంత నొచ్చుకుని గిలగిలలాడి పోవల్సింది ఏమున్నదో దాన్ని" స్టారులా గున్నా"వని ఎవరన్నారో సీతారామునికి తెలిసిందికాదు

"ఛా! ఎందుకే పిల్లా నీకంత రోసం? నువ్వు చక్కని చుక్కవేలే పో నేను పోవాలి. అయ్యగారు మంచంమీదున్నారు"—బుగ్గమీద చిటికవేసి పరిగెట్టేడు సీతారాములు

అయ్యగారికి జబ్బుచేసింది రెండు హమేషా ఉంటున్నా డాయన్ని కనిపెట్టుగుని సీతారాములు.

అరుగురు డాక్టర్లు! అయ్యగారు నాటికి ఆరవ రోజున మధుర వెళ్లవల్సివున్నది గనక ఐదు రోజుల్లో ఆయనను బాగుచెయ్యాలని ప్రయత్నం చేస్తున్నారు

అయ్యగారికి మందు తాగాలన్నా భయమే ఆయన కడుపునొప్పి వార్త ఎలా తెల్సిందో ఐదారు వందల మైళ్ల పరిధిలో ఉన్న వారస దాయాది బృందమంతా వచ్చి వాలిపోయింది

సీతారామునికి కంట కునుకు లేదు అయ్యగారి కడుపునొప్పికి ఆయనమీద కనికారంలేదు

అయ్యగారికి ఏర్ కండిషన్డు రైలుబండిలో రిజర్వైన రెండు సీట్లు రద్దుచేసి తీరాలన్నారు డాక్టర్లు వీల్లేదు ఏడోతేదీ ఉదయం నేను మధురైలో ఉండాలన్నారు అయ్యగారు

"ఒరే రాములు నువ్వు యీసారి కూడా నాతో రావాలిరా" అయ్యగారు యిటీవల వాడికి సుఖాన్ని, ఆటవిడుపుని యివ్వడంలేదు ఎక్కడకు వెళ్లినా వాడున్నూ ఆయనతోపాటు ఉండాల్సిందే

వాడికి అయ్యగారిని వదిలి ఉండడం యిష్టం లేదు గాని అస్సలు మాలచ్చిమిని చూసిందికైనా, తోటలో పిచ్చిగా పరుగులుతీసిందికేనా లేని బాధ స్పష్టంగా ఉంది

మాలచ్చిమి కనిపించినప్పుడేనా, దాని కులుకు, షోకు ఎక్కువగానే ఉన్నది గాని, వాడికిమళ్లే దానికి, యెడబాటుబాధ తెలిసినట్లు కనిపించడం లేదు అది వాడికి భేంగే అయికూచుంది మాలచ్చిమి ఖరీదైన చీరెలు, నగలు ఎలా సంపాదిస్తున్నదనే ప్రశ్న వాడిలో ఉదయించిందేగాని అది యింకా అనుమానం అవలేదు దొంగతనం, పెనకేసుకోవడం అనే రెండు లక్షణాలను సైతం దానికి అంటకట్టడం వాడికి యిష్టంలేదు

అయ్యగారు తనకేసి చూసిన ఒంటరివేళ సీతారాము లన్నాడు

"అయ్యా! ఆరోగ్యం బాగులేదు ఇన్స్పెక్షనూ వద్దు, ప్రయాణమూ వద్దు. నామాట వినండి"



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన ధర్మమునుగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City


## సుఖం

వాడు రెండు చేతులతోను అయ్యగారి పాదాలను మెత్తగా పట్టుకున్నాడు

"కాదురా నువ్వు మధురై పద ... నాకోసరం రిజర్వుచేసిన రైల్లో పద .. ఫైల్సు తీసుకొని సెక్రటరీ నాతో వస్తాడు నాకు బ్రతికి సుఖం లేదురా రాముడూ ." అయ్యగారి నిర్ధారణగా మాట్లాడ్డమే తతిమ్మా జనం ఎరుగును కాని సీతారాములు ఆయన బేలమాటలు కూడా వినగలడు

"వద్దయ్యా! మీకు లేని సుఖమేంటి? కోటీశ్వరులు"—

"వెళ్లరా! నేను వచ్చి చెబుతాగా వెళ్ళు"—అయ్యగారికి హుకుం యివ్వడం ఒక్కటే తెల్సునని నౌకర్లందరికీ తెల్సినసంగతి సీతారాములు కూడా ఎప్పుడూ కొట్టిపారేలేదు

"సరేనయ్యా" అన్నాడు అన్నాడు కాని గుండెలు జారిపోయాయి వాడికి ఎక్కడి మధురై ఎక్కడి తను అసలు తనెవడు ? అయ్యగారి సీట్లో కూచుని వెళ్లడానికి

"నీపుణ్యం ఏంటోగాని దిక్కుమాలిన వాడివైతేనేం గాని రాజభోగంరా నీది" అనేశాడు బేగ్ నందుకుంటూ డాక్టరు డాక్టరు అలా అంటూ వాడి వీపుమీద కసిగా చరిచిన చరుపు యింత పిసరు వాడికి ఆనలేదు — మాటలుమాత్రం గుండెల్లో పొడుచుకున్నాయి

"ఛీ! బ్రతుక్కి సుఖంలేదు" అన్నది వాడి అంతరాత్మ

"ఛీ! యిప్పుడే పోయి రాజీనామా యిస్తాను. దిక్కుమాలిన బ్రతుకు చస్తాన" న్నాడు గట్టిగా విసురున అయ్యగారిదగ్గరికి వెళ్లాడు

"ఇష్షు బయటికి నడు" అన్నది నర్సు అయ్యగారికి నిద్రపట్టింది కాబోలు సీతారాములు బయటికి నడిచేడు అయ్యగారు కన్నుమూస్తే తనెవరింక ? నౌకరు నౌకర్లకి కూడా కిట్టని నౌకరు

వాడి గుండెల నేదో నమిలేసినట్లయింది

సెక్రటరీ వచ్చి కూకలేశాడు "పదరా స్టేషనుకి దొరా! అంతా రెడీ" అన్నాడు

సీతారాములికి అయ్యగారిని వదిలి వెళ్ల బుద్ధి అవలేదు "మరి అయ్య విమానం బుక్‌చేశారా ?" వాడి ప్రశ్నకి సెక్రటరీ ఎంతో వెటకారంగా "చిత్తం" అన్నాడు

సీతారాములికి అయ్యగారిని వదిలి వెళ్ల బుద్ధయ్యిందిగాదు వెళ్లక తప్పిందికాదు

## 3

రైలుస్టేషను చాలా పెద్దని విచిత్రంగా లేదు సీతారాములికి అది వాడికి అలవాటైన స్టేషను— వాడు యింకా పెద్ద స్టేషన్లు చూశాడు. కాని అంతా కొత్తగా ఉంది

"ఇవి లక్షలకి విలువైన కాగితాలు ఒరే! భద్రం సుమా రెండుసీట్లు నీకే .. ఏరోకండిషన్డురా బాబూ! వెళ్ళు వెళ్ళు , అక్కడ





అతి త్వరలో

కురుల్లను బలపరచుటయే గాక, మనోహరమైన విడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును దీనిలో చేర్చిన ఔషధి సంపతివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి



రీటా

కేశ సంపదకు శ్రేష్ఠం

అందమైన కేశ సంపదకు

రీటా కంపెనీ, మద్రాసు-1

R-5.TG

అయ్యగారికి ఫ్యాక్టరీ వాళ్లిచ్చిన రూమ్‌లో యివి పెట్టుకో " సెక్రటరీ సాగనంపుతూ చెప్పేడు

సీతారాములికి గుండెలు పీకుతున్నట్లుంది రైలు నిర్దాక్షిణ్యంగా కదిలిపోయింది. వాడు అయ్యగారి పెట్టె నొక సీటులో ఉంచాడు రెండో దానిలో తాను ఒదిగి కూచున్నాడు

రైల్లో చలిగా చల్లగా ఉంది బయట చిక్కగా చీకటి ఉందనుకున్నాడు లోపల ఆకుపచ్చ దీపం

మెత్తని సీటు వాడికి ముళ్లకంచెలా గుంది

వాడు జేబు పట్టుకుని ముడుచుకుని కూచున్నాడు కునుకు రానేలేదు జేబులో ఐదువందల రూపాయి లున్నాయి అక్కడ హోటల్లో కట్టాలన్నాడు సెకరట్రీ

అసలు తాను ఎక్కడికి వెళుతున్నదీ మరిచిపోయాడు సీతారాములు వాడికి అయ్యగారి కడుపునొప్పి గురించి బెంగ

కళమ్మ పెళ్లిగురించి తలపోత లొచ్చాయి "ఇంచక్కా పిల్ల బొంబాయి సమ్మంధం ఒప్పుకుంటే అయ్యగారికి సుఖం ఉంటుందనుకున్నాడు కాని కళ కాలేజీలో ఎవర్నో ప్రేమించిందన్న అనుమానం వాడికి పోలేదు సీతారాములికి భయం వేసింది

కళ ప్రేమవ్యవహారంగాని, కాంతి పెళ్లి విషయంగాని అయ్యగారికి తెలిస్తే ఆయన రివాల్వర్ తీసి ఆ ఇద్దర్నీ కాల్చేస్తాడు

సీతారాములు కళ్ళు గట్టిగా మూసుకున్నాడు. రైలు వెడుతున్నదో అవతల వెలుతు రున్నదో .. బయట ప్రపంచ మున్నదో పగలో రాత్రో .

వాడు ముడుచుకుని కూచున్నాడు చలిగా ఉంది బాధగానూ ఉంది మాలచ్చిమిగురించి జ్ఞాపకం వచ్చింది

"మాలచ్చిమి కంతడబ్బు ఎక్కణ్ణించి వస్తున్నదో . " నన్న అనుమానం వచ్చింది అది సిల్కుచీర కట్టుకుంటున్నది బంగారం గొలుసు చేయించుకుంది

"కోటీశ్వరుడి తర్వాత అంతోడు, నీ నీడుండగా నాకు కొదవేంటి ?" అన్నదది వాడు జుట్టు పీక్కున్నాడు దాని మాటలు వాడి కర్థం అవలేదు

అయ్యగారికి ఎన్నో రహస్యాలున్నాయని, అవన్నీ తనకు తెలుసునని—అందరూ అనుకుంటారు కాని అయ్యగారికి సుఖంలేదన్న రహస్యం ఒక్కటే కద తనకు తెలుసు !

అయ్యగారి రహస్యాలు వాడు ఆలోచనలలో సుడిగుండంలోపడ్డ పడవలాగ గిరగిర తిరిగేడు

పెద్దకొడుకు లాయ రవలేదనీ .. కారు తాకట్టుపెట్టి డబ్బు ఖర్చు చేశాడనీ అయ్యగారికి బెంగ

చిన్నకొడుకు తన సంతకం ఫోర్జరీచేశాడని చెక్కు మార్చుకున్నాడు అనీ ఆయన బాధ.

కళ ఎన్ని సమ్మంధాలు చూసినా, చేసుకో వద్దంటున్నదనీ ఆయనకి కోపం.

తమ్ముడు దొరసానిని చేసుకొని సీమనించి దిగబోతున్నాడనీ ఆయనకి దిగులు

ఆయన "రంజన" కి బంగళా యిచ్చేసిందికి కారణం . అమ్మగారి మీది కోపం . క్లబ్బులకు చెక్కుబుక్కు తీసికెళ్ళడానికి అమ్మగారిమీద ఆయనకు పోయిన నమ్మకమే కారణం

సీతారాములికి నిద్ర రాలేదు ఆకలి వేయలేదు రైలుబండి ఐదువందల మైళ్ళు ఆగుతూ పరిగెడుతూనే ఉంది

"బాబోయ్ ! ఈ ఉద్యోగం వదులుకుంటాను దిక్కుమాలినవాణ్ణి నాకు ఈ అయ్యగారితో సమ్మంధం ఏమిటి ? తిరిగివచ్చి నౌకరీ వదిలేస్తాను మాలచ్చిమితో మరోవూరు పోతాను " అని గట్టిగానే అనుకున్నాడు వాడు

అందరూ గొప్పవాళ్ళ ప్రయాణంచేసే ఆ రైలు పెట్టెలో సీతారాముడి మాటలు ఎవ్వరికీ వినిపించలేదు నిద్ర చలి . అందులో రెండోది సీతారాముల్ది మొదటిది తతిమ్మావాళ్లది

సీతారాము లదివరకూ అయ్యగారు ఆయన సమస్యలు వీటి గురించి బాధపడేవాడు మాలచ్చిమికి కూడా వాడు తనబాధ చెప్పేవాడు కాదు 'దానికులుకు వెంటనే చచ్చిపోయేదని" భయం దానికి అయ్యగారిమీద ప్రేమలేదు

తోటలో ఒక్కడే బాటప్రక్కని ఒంటిరేక బంతిపువ్వుతో చెప్పుకునేవాడు

తనెక్కణ్ణించి వచ్చాడో ? అసలీ అయ్యగా రెందుకు తన నిటువంటి ఉద్యోగంలో ఉంచుకున్నాడో అయ్యగారినే అడగాలని చాలాసార్లు అనుకున్నాడు అడగలేకపోయాడు

* * *

మధురై స్టేషనుతో దిగిరమ్మని పోలీసులు వచ్చి దిగమనేవరకూ వాడు ఆలోచిస్తూనే ఉన్నాడు

వాడు బిక్కచచ్చిపోయాడు. వాడిభాష పోలీసులకి గాని తెలియలేదు

సీతారాములికి ప్రపంచంమీద కోపం వచ్చింది. తనను అందరూ హింసపెడుతున్నట్లే అనిపించింది "ఛీ ! అంతా అయ్యగారి నించే వచ్చింది . ఛీ ఆయన పాడు ఉద్యోగం మరి చెయ్యను. రాజీనామా యిచ్చేస్తా"నంటూ వాడు గావుకేకవేశాడు.

లాభం లేకపోయింది

పోలీసులే వాణ్ణి మరి ఆరుగంటల తర్వాత పెద్ద హోటల్లో, అయ్యగారిపేర రిజర్వయిన రూములో వదిలిపెట్టేరు

సీతారాములికి "అయ్యగారు వస్తారుకద యిక ఆయనకి చెప్పేస్తాను కద యీ నరకం నాకొద్దని" అనే ధైర్యం వెంటనే వచ్చింది

గదిలో అయ్యగారి సామానులన్నీ పెట్టి గది ముందు కూచున్నాడు సీతారాములు

ఆకలి వెయ్యలేదు నిద్ర రాలేదు, సీతారాములికి అయ్యగారి కారు కోసరం వాడు హోటలు గేటు కేసి చూస్తూ అలాగే గుమ్మంలో కూచున్నాడు కళ్లు కాయలు కాచేయి

శరీరం పీక్కుపోయింది విమానంలో రావల్సిన అయ్యగారు రాలేదు వాడి ధైర్యం దిగజారిపోయింది

అయ్యగారు రాగానే వాడు పారిపోదామనుకున్నాడు ఇక విముక్తి లభిస్తుందన్న నమ్మకం నన్నగిలిపోగానే వాడు ఫ్యాక్టరీకి పరిగెట్టేడు

వాణ్ణి చూసి "మీ అయ్యగారికి ఆపరేషను చేస్తారు రేపు నువ్వు తిరిగి పో" అన్నాడు మేనేజరు

సీతారాములికి గుండెలు జారిపోయాయి మేనేజ రిచ్చిన టిక్కెట్టు అయ్యగారి సామానుతో వాడు రైలెక్కాడు

రైలు నాడు అందులో కూచున్నా యీసారి వాడి గుండెలమీదే పరిగెత్తింది చెవుల్లోనే హోరెత్తింది. "అసలు నే నెవరు ? నన్నెందు కీ నరకానికి అయ్యగారు గురిచేశారు ? ఆయన్నే అడుగుతా" ననుకున్నాడు ఏదువందలమైళ్ళ దూరంపొటువాడు. "అప్పటికిగాని తనకి సుఖంలే" దనుకున్నాడు

సీతారాముల్ని ఎవ్వరూ పోల్చలేనంతగా పీక్కుపోయాడు వాడు బంగళా చేరుకొనేసరికి వాణ్ణి వాడే పోల్చుకోలేక పోయేడు

అయ్యగారి మరణవార్త వాడి చెవుల్లో పడింది వాడు పరిగెట్టేడు పరిగెడుతూ — తోటలో మొక్కలకి నీరుపెట్టే కాలువలవార ఒంటిరేక గడ్డిబంతి పువ్వు దగ్గర పడిపోయాడు

"అయ్యగారు సుఖపడ్డాడు నేస్తం విన్నావా? నన్నుమాత్రం నన్నుమాత్రం ... అసలు నేనెవరు ? నే నెవరు "

గడ్డిబంతిపువ్వు తలూచిందికాని మాటలాడలేదు సీతారాముడి ఆఖరిమాటలు విన్న దొక్క ఆ పువ్వేను మరెవరూ వాణ్ణి చూడలేదు అయ్యగారు ప్రాణం విడుస్తూ "నాయనా రాములూ" అన్న మాటలు—సీతారాములు వినలేదు అయ్యగారి "సుఖంలేదన్న" మాట ఒక్కటే వాడికి దక్కింది

సుఖం దక్కిందికాదు

రహస్యం —తాను ఎవరన్న "రహస్యం"— చిక్కిందికాదు. ★

---

ఓడమీాద కడ్డీలు పట్టుకొని వంగి సముద్రములోకి చూస్తున్న ఒకస్త్రీ పొరపాటున సముద్రములోకి జారిపడింది. వెంటనే ఇంకొక మనిషి దూకి ఆమెను లైఫ్‌బోటు వచ్చేదాకా కాపాడాడు తీరాపైకి వచ్చింతరువాత చూస్తే ఆమనిషి చాలా వృద్ధుడు. చుట్టూవున్న జనం అతని సాహసానికి పొగడసాగారు. ఒళ్లు తుడుచుకుంటూ ఆవృద్ధుడు ఇలా అన్నాడు "ఇంతకీ ఆమె పడంగానే నన్ను సముద్రములోకి నెట్టింది మీాలో ఎవరు."

యం. వి. రామకృష్ణరావు (చీరాల)

---